హొసూరు కతలు

# ఆటాడుకుందాం... రా!




అగరం వసంత్

# ఆటల వరస


| | | | |
|---|---|---|---|
| | *మెచ్చుకోలు* | *– కలువకుంట నారాయణ* | *9* |
| | *నా మాట* | *– అగరం వసంత్* | *11* |
| 1. | అ... ఆ... ఆట | | 15 |
| 2. | అవ్వలక... బువ్వలక... ఆట | | 17 |
| 3. | రాజట్ల... రాళ్లాట | | 19 |
| 4. | చప్పాళ్లు | | 23 |
| 5. | కోతి కొమ్మాట | | 25 |
| 6. | మామిడి వాట ఆట | | 27 |
| 7. | మూట్లాట | | 29 |
| 8. | చెండాట | | 31 |
| 9. | రాజారాయి ఆట | | 33 |
| 10. | చెన్నా మన్నాలు ఆట | | 35 |
| 11. | కడ్డాట | | 37 |
| 12. | జల్లి.. కట్టె ఆట | | 39 |
| 13. | అగ్గిపెట్టాట | | 41 |
| 14. | మలగంబము ఆట | | 43 |
| 15. | ఉప్పర పట్యాట | | 46 |
| 16. | ముట్టే ఆట | | 49 |
| 17. | కుంటి.. ముట్టే ఆట | | 51 |
| 18. | అప్పాలమ్మ.. తిప్పాలు ఆట | | 53 |
| 19. | వానగుంతలాట | | 55 |
| 20. | కాళంచి ఆట | | 57 |
| 21. | మూడురాళ్లాట | | 59 |

22. తువ్వాలు ఆట 61
23. శలిమి – కొలిమి ఆట 63
24. తీళ్ల తీగ ఆట 66
25. జీర్జింబాట 68
26. గిరిగిరి ఆట 70
27. పరక్కడ్డి పువ్వు ఆట 72
28. తోకాసులాట 74
29. ఏటు.. పండు.. ఆట 76
30. రంగులాట 79
31. జారే బండాట 81
32. కట్టె... చేతులాట 83
33. కట్టే... కాలు ఆట 85
34. బొమ్మ బొరసు ఆట 87
35. కన్ను ఆట 89
36. కసువు... పువ్వు ఆట 91
37. చింత గింజలాట 93
38. అవ్వ... అప్పచ్చి ఆట 96
39. చూర చెండాట 98
40. కాలు చెండాట 100
41. ఉద్దిలు చెండాట 102
42. చేతులు... సర్పిణి గుంజాట 104
43. చేతులు... జోడి ఆట 106
44. రాయి, మన్ను, కసువు ఆట 108
45. గజ్జె పిచ్చుకలాట 110
46. బోకి పంచాట 112
47. కడ్లేతే ఆట 114
48. పదిరాళ్లాట 116
49. అప్పు... దడ... ఆట... లేదా నది.. దడ ఆట 118
50. గాజు – పొప్పలు ఆట 120














51. బంగరాల ఆట 122
52. దిగులాట 124
53. లగ్గోరి ఆట 126
54. ఏతం... దూతం ఆట 128
55. ఈడ్సులాట 130
56. సాకలు బండాట 132
57. ఉట్లాట 134
58. చౌకా.. బారా ఆట 136
59. సరి.. బేసి ఆట 138
60. కణ్ణాముచ్చాలు ఆట 140
61. కణ్ణాముచ్చాలు – కండ్లకి బట్ట ఆట 142
62. కణ్ణాముచ్చాలు – దాక్కొనె ఆట 144
63. జమీను ఆట 146
64. రాజా రాణి ఆట 148
65. సిడిరన్న ఆట 150
66. జొన్నకడ్డాట 152
67. కుంటే బిళ్ల... కుంటే ఆట 154
68. కుంటే బిళ్ల.. జారాట 156
69. కుంటే బిళ్ల... కిష్ణకాలు ఆట 158
70. కుంటే బిళ్ల... గుర్రం కాలు ఆట 160
71. కుంటే బిళ్ల... అరి కాలు ఆట 162
72. కుంటే బిళ్ల... అమిటి ఆట 164
73. కుంటే బిళ్ల 8 ఇండ్లు.. కుంటే ఆట 166
74. కుంటే బిళ్ల 8 ఇండ్లు.. తెల్ల నల్ల ఆట 168
75 కుంటే బిళ్ల... 8 ఇండ్లు.. తల కాలు ఆట 170
76. కుంటే బిళ్ల 8 ఇండ్లు... పువ్వు మొగ్గ ఆట 172
77. కుంటే బిళ్ల 8 ఇండ్లు.. అమిటి ఆట 174
78. కుంటే బిళ్ల... కొండాట 176
79. కుంటే బిళ్ల... పాండిల ఆట 178






80. కుంటే బిళ్ల.. పదిండ్ల ఆట 180
81. గోళీలు.. ఏటు జాండు ఆట 182
82. గోళీలు... పొడవు గీతాట 184
83. గోళీలు.. చక్క బొమ్మ ఆట 186
84. గోళీలు... మూడు బొద్దిలాట 188
85. గోళీలు... గుండాట 190
86. గోళీలు... సయ్యి గుయ్యి ఆట 192
87. గోళీలు... సొణికి (ముక్కోణం / త్రిభుజం) ఆట 194
88. అచ్చనరాళ్లాట 196
89. అచ్చనరాళ్లు... జల్లిడి ఆట 198
90. అచ్చనరాళ్లు... పొయ్యి ఆట 200
91. అచ్చనరాళ్లు... పాదాలు ఆట 202
92. అచ్చనరాళ్లు... ఎంద్రకాయి ఆట 204
93. అచ్చనరాళ్లు... తక్కడి ఆట 206
94. అచ్చనరాళ్లు... తొట్టండ్లు ఆట (ఊయ్యాల తొట్టి) 208
95. అచ్చనరాళ్లు... శిలావలుకులు ఆట 209
96. అచ్చనరాళ్లు... మూత ఆట 211
97. అచ్చనరాళ్లు... గుడాట 213
98. అచ్చనరాళ్లు... సేరు ఆట 215
99. అచ్చనరాళ్లు... ఆశ, దోశ, అప్పలం ఆట 217
100. 'గట్ట' ఆట 219

# అ... ఆ... ఆట

"అమరేసు గిమరేసు – గులుగులు గుమరేసు – తారం తమరేసు – నీ పేరు అమరేసు" అంటా నేను ఆట మొదలు పెడితిని.

"ఆంజప్ప గింపజప్ప – గులుగులు గుంజప్ప – తారం తంజప్ప – నీ పేరు ఆంజప్ప" పాట పాడినట్ల నా పైన ఆట ఆడే గిరిగాడు.

"ఇబుడు వేరే అచ్చరంల ఆడు" అంట్ని.

నేను అనింది తడువు "కమల గిమల – గులుగులు గుమల – తారం తమల – నీ పేరు అమల" అనె గిరి.

"రమేసు గిమేసు – గులుగులు గుమేసు – తారం తమేసు – నీ పేరు అమేసు" టకటక పలికితిని.

ఈ కిత వాడు రవి పేరుల ఆట ఆడతా మాటల్ని పలికితే నేను రాము పేరుల ఆట ఆడితిని. ఇట్ల మేము ఒగొగరు యారే యారే పేర్లని అనుకుని మాటల్ని ఆట క్రమముల పలకతా ఉండాము.

"ఇదేమన్న అబుటినింక నేను సుస్తావుండాను. ఆట అని సెప్పి మాటల్ని పలకతా ఉండారు" అనె పక్కూరి పీనాసి పాపిగాడు.

"ఈ ఆట అన్ని ఆట్ల మాద్రిగా నేలమింద, మాన్లమింద ఎగరలాడి దుముకులాడే ఆట కాదురా, 'నోరు'ల ఆడే ఆట నోటి మాటల ఆట" అంట్ని.

"ఇంతేనా? ఇంగేమన్న పెద్దతనము ఈ ఆటల ఉందా?" అడిగె పాపిగాడు.

"వుందిరా! అ – ఆ – లతో వచ్చె యా పేరునైనా మనసుల అనుకుని మాటల ఆట క్రమముల ఆ పేరు పలికితే ఆపేరులానే చివర ఆట ముగుస్తుంది. అంటే ఆ పేరే వస్తుంది. ఇంగ వేరే ఏ పేరుని పలకతా ఆడినా సరే అ – ఆ – లతో వచ్చే పేరుతోనే ముగుస్తుంది" అంట్ని.

"అవునా? సూస్తాము" అంటా వాడు "కనక గినక – గులుగులు గునక –







# రాజారాయి ఆట

"నల్లరాయి, చెక్కరాయి, వీపు ఉజ్జేరాయి, బెణసరాయి ఇట్ల రాయిల్ల రాజారాయి ఆట ఆడేకి యాది బాగుంటుందన్న" అంటా మా అన్న మా పెద్దయ్య కొడుకుని అడిగె.

"వీపు వుజ్జేరాయి, బెణసరాయి అయితే బాగుంటుంది. యాలంటే ఈ రాళ్లు చేతులకి కుచ్చుకోకుండ ఆట ఆడేతబుడు రాజారాయిని బలే దుబ్బుతాయి" అనె.

"రాజారాయి అంటే ఏమన్నా?" నేను అడిగితిని.

"నీకి అది తేలిదా! నువ్వు యబుడు ఆ ఆట ఆడలేదా?" అంటా అడిగె.

"లేదు గోపన్న" అంటా మా పెద్దయ్య కొడుకుని శూస్తా అంట్ని.

"రా రా నీకి నేర్పిస్తా" అనె.

నేను మా గోపన్న ఎనకనే పోతిని.

ఆడుండే ఒగ చక్కరాయిని ఎత్తుకుని యీదిమన్నులా గుండ్రముగా కడ్డిల ఒగ గీత గాతముగా గీసి ఆ గుండ్రముల చక్కరాయిని నిలిపి, "సూడ్రా తమ్ముడు, దీన్నే రాజరాయి అనేది" అనె.

"ఓ ఇదేనా రాజురాయి అంటే" అని ఆచ్చెరముగా అంట్ని.

"వూన్రా.. దీన్నే రాజరాయి అనేది" తిరగా అని ఆడనింక ఇరవై అజ్జలు (అడుగులు) ముంద్రకి నడుసుకుని పోయి ఆడ నిలుసుకుని అయిదు అజ్జలు అడ్డముగా తిరగా మన్నులా ఒగ గీత గీసే.

"సూడ్రా తమ్ముడు ఈ ఆటకి ఇది అద్దు. ఈడ నిలుసుకుని బెనసరాయినో, వీపు ఉజ్జేరాయినో చేతిలా తీసుకుని గురి చూసి రాజారాయిని జోరగా కొట్టాల" అనె.

"ఓ.. ఇంతేనా? ఈ ఆట అని నేను గురిచూసి రాజారాయిని కొడితిని, రాజారాయి పడిపోయ. ఆయ్! నేను ఆట గెలిస్తిని" జోరగా అంట్ని.

"రేయ్! తమ్ముడు రాజారాయి పడితే ఆట గెలిసినట్ల కాదు. ఆ గీసిందే గుండ్రము నింక రవంతైనా అవతల పడాల" అనె.

# జల్లి.. కట్టె ఆట

"సుదాండల్ డబుకు డబల్ కట్‌కల్" అంటా కట్టెల 'జల్లి'ని పైకి ఎత్తి విసరే రంగడు.

ఆ 'జల్లి'ని పట్టుకునేకి పోయి చేతిని అడ్డం పెడితిని. అది నా చేతికి చిక్కినట్లే చిక్కి కిందపడె. ఒగేల అది నా చేతికి చిక్కింనింటే రంగడు ఆటలా నింక తప్పుకుని నేను ఆట ఆడింట్ను.

రంగడు జల్లి కొనని గురిచూసి కట్టెల కొట్టె, అది రవంత పైనకి ఎగిరినంక జోరగా కట్టెల తిరగా కొట్టె. అది యాభై మూరల దూరంలో పడె. ఆడనింక తిరగా కొట్టె, జల్లి యింగ రవంత దూరములా పోయి పడె. ఇట్ల కొడతా ఆడతా అర్ధము పర్లాంగు దూరము వచ్చీశా రంగడు. వీడు సామాన్యముగా ఆటనింకా తప్పుకొనట్లు కానము అనుకుని వాని ఆటని సూస్తా పోతావుండాను. ఈ కిత వాడు కొట్టిందానికి జల్లి ఎగర్లే, తిరగా కొట్టె కాలే తిరగా కొట్టె 'జల్లి' ఎగిరే కాని వాడు కట్టెల 'జల్లి' తిరగా కొట్టినబుడు గురి తప్పే. మూడు కితలు గురితప్పితే ఆటల నింక తప్పుకోవాలనేది ఆట సూత్రము. ఆటికి వాని ఆట ముగిశె. ఆడనింక నేను ఒగ కాలులా కుంటుకుంటా ఆట మొదలుపెట్టిన తావుకి పోతిని.

ఈ ఆటల 'జల్లి' అంటే ఒగ జానెడు అంత పొడవు బటికినవేలు అంత దప్పము వుండె కట్టె. దీన్ని రెండు పక్కలా సూపుగా జీకింటాము. ఇంగ కట్టె అంటే ఒక మూరిడు పొడవు శాటికట్టె కన్నా రవ్వంత దప్పము వుండే కట్టె. ఈ ఆట ఆడేకి మొదలు జానెడు పొడవు రెండించలు గాతముగా మన్నుల గుంత గీసి ఆగుంతపైన జల్లిని అడ్డముగా పెట్టి, ఆమీట కట్టెల పైనికి విసరాల, అది యాడ పడుతుందో ఆడనింకా దాన్ని కొడత ముంద్ర పోవాల. ఇంచేపు రంగడు చేసింది అదె.

నేను గుంతతాకి వచ్చి జల్లిని అడ్డంగా పెట్టి కట్టెల జోరుగా పైనకి విసిరితిని. అది పోయి అంత దూరముల పడె. ఆడికి పోయి "సుదాండల్ డబుకు డబుల్ కట్‌కల్"







# మలగంబము ఆట

"ఇందాగంట మలగంబము ఆటల మా వూరోళ్లని ఎవరు గెలిలే. ఈకిత కూడా అట్లే అయ్యేది" గోపాలన్న మీసము మెలేసి మా తాత తావ అంటావుండాడు.

"తైలము మానుని బాగా జీకి దానికి ఆముదము పూస్తారు. ఆ మానునెట్ల ఎక్కేది" అనె రంగన్న.

"మా వూరోళ్లు ఎట్లేక్కతారు" తిరిగా ఎక్కిరిస్తా అనె గోపాలన్న.

"అదోగ న్యాకురా" అనె తాత.

"ఆ న్యాక్యాదో మీరూ సూపీయ వచ్చు కదా?" మా తాతని సూస్తా ఇంగా ఎక్కిరిస్తా అనె గోపన్న.

"మా వూరోళ్లకి న్యాక్ లేకుండా కాదురా? మీ 'నసీపు' బాగుంది" తాత నిదానముగా అనె.

"ఇట్ల నామర్థ మాట్లు మాట్లాడకూడదు" అని గోపాలన్న అంటానే నాకి రేగిపాయ. "ఎయ్! ఏమయ్య అట్ల నోటికొచ్చినట్ల మాట్లాడతావు. ఈకిత నేను వచ్చి మలగంబము ఎక్కి నీ గర్వము మీ వూరోళ్ల గర్వము అణస్తా" అంట్ని.

"నీ ఆవేశము నా మింద కాదు అబ్బయ్య మలగంబము మీద సూపీయి, నీకి రెండింతలు నజరానా ఇస్తా" అనె గోపన్న.

"నీ నజరాన ఎత్తుకుని పోయి తిప్పలా ఏయి, పోయి మలగంబము చేయమని మీ వూరోళ్లకి చెప్పు" జోరగా అంట్ని.

అట్ల నేను అనిందానికి గోపాలన్నకి రేగినట్లుంది. తువ్వాలుని కింద ఏసి పంచ ఎగరేసుకి ఆడనింకా ఎల్లీశా.

నేనూ రోశముగా ఆడనింకా వచ్చీస్తిని.

మా తోటల కడల వుండే తైలము మానుని నున్నగా వుజ్జి, ఎక్కెకి సురువు చేస్తిని.

ఇట్ల రెండు దినాలు తైలము మానుని ఎక్కినంక మూడోనాడు మానెక్కి మానుకి ఆముదము పూస్తా కిందికి దిగితిని. అబుటికే నాకి 'గస' ఎత్తుకునీశా, పోయి గుడువలా

# వానగుంతలాట

నేను వానగుంతలాటకని రెండు ఇంచలు గాతము అరచెయ్యి ఎలుపు జాగాలా సొలుపుకి అయిదుగుంతలుగా రెండో సోలువులుకి పది గుంతలు ఎదురెదురుగా నేలమింద చేస్తిని.

ఆందాతలికే మర్రిగాడు అచ్చునరాళ్ల కన్నా చిన్నరాళ్లని ఎత్తుకుని వచ్చి గుంతకి అయిదురాళ్లు మాద్రిగా పది గుంతలకి 50 రాళ్లు ఏసే.

"ఆట మొదలు నువ్వే ఆడు" అనె

"నేను సరే" అని మొదలు గుంతలాని అయిదు రాళ్లని ఎత్తుకుని దాని పక్కలా వుండే గుంతలాకి ఒగొగరాయినే ఏస్తా పోతిని ఆరో గుంతలాకి రాళ్లు అయిపాయ. ఆమీట ఏడో గుంతలాని అయిదురాళ్లని ఎత్తుకుని దాని పక్కలాని గుంతలకి (8,9.10,1,2) ఒగొగ రాయినే ఏస్తిని ఆమీట మూడోగుంతలాని అన్ని రాళ్లని ఎత్తుకుని ఆడనింక పక్క గుంతలకి రాళ్లని ఏస్తాపోతిని. ఆ రాళ్లు ఏసింది అయిపోతానే 10వ గుంతలాని రాళ్లు ఎత్తుకుని ఆట ఆడతిని. అబుడు 7 గుంతల ఒగరాయి మిగిలె దాని ఎత్తి ఎనిమిదో గుంతల ఏస్తి 9 గుంతలాని రాళ్లని అన్ని గుంతల ఎస్తావస్తిని ఎత్తుకునిన రాళ్లు అయిపాయ దాని పక్క గుంతల ఒగ రాయికూడాలే. నేను ఆటలానింకా తప్పుకుంట్ని సొలిపోలే.

ఆడనింక ఆట మర్రిగాడు సురువు చేసే. వాడు గుంతలాకి రాళ్లు ఏస్తా ఆట ఆడే. అబుడు ఒగ గుంతల రెండు రాళ్లుండే వీడు ఒగ రాయి ఏసి మూడు రాళ్లని ఎత్తి వాని పక్కల పెట్టుకుని (ఈ ఆట ఆడేతబుడు మూడురాళ్లు వస్తే ఆ రాళ్లు వాళ్లకే) తిరగా గుంతలాకి రాళ్లు ఏస్తా ఆట ఆడతా వుండాడు.

ఇట్ల ఆడతావున్నెబుడు వానికి కూడా కాలీ గుంత వచ్చె. వాడు ఆట తప్పుకుంటూనే నేను ఆడితిని. నాకు కూడా మూడు రాళ్లు ఆట ఆడేతబుడు రెండు కితాలు 6 రాళ్లు చిక్కె. ఇట్ల మూడు రాళ్లు వచ్చినబుడు రాళ్లని ఎత్తి పక్క పెట్టుకుంటా కాలీ గుంత వచ్చినబుడు ఆటని. ఎదురు ఆట ఆడేవానికి ఇడస్తా ఆట ఆడతా వుండాము. శానా

# జీర్జింబాట

"జీర్జింబాట ఆడదాము రావే మాల" అంటా నన్నిపిలిసే నీల.

"ఈగలు వుండాయా" అని అడిగితిని.

"వుండాయి రా" అనె.

నేను పోయి పూలుకట్టే సన్న దారము వుంట ఎత్తి చేతిలా పెట్టుకుని యీదిలాకి పోతిని.

"రా జీర్జింబాటకి పులుగలు (ఈగలు) పట్టుకుని వస్తాము" అంటా వూరి పక్కలోనే వుండే చేనులాని అనపచెట్లతాకి పిలుసుకుని పాయ.

నీల చెప్పింది నిజమే జీర్జింబ పులుగులు అనపచెట్టు సుట్టు తిరగతా వుండాయి. నేనూ మాల ఒగొగ ఈగని పట్టుకుని అగ్గిపెట్టెలా ఏసుకుని ఈదిలాకి వస్తిమి.

"ఏమీకా ఆ అగ్గిపెట్టెల్ల" అంటా అడిగే రాద.

"జీర్జింబ ఈగలే" అంటిమి.

"ఈగలేమిటికా"

"ఆట ఆడేకే" అని మేము అంటానే "ఈగల్ని పట్టి అదెట్ల ఆట ఆడతారో నాకి సూపికా" అంట మాతాకి వచ్చె.

"రావే సూడిరా" అంటా మెల్లిగా అగ్గిపెట్టెని ఇప్పి జీర్జింబపులుగని రెండు ఏళ్లలా పట్టుకుని దాని తలకి బిగ్గా కాకుండా రవంత వదులుగా దారముకట్టి గాలిలాకి ఇడిస్తిని. అది గుయ్యని దణి (శబ్ధం) చేస్తా గాలిలా ఎగరతా వుంటే నేను దారాని ఇడస్తావుండ. అట్లే మాల కూడా చేస్తావుంది.

మాల జీర్జింబ ఈగ కన్నా నా ఈగే శానా దూరము గాలిలా ఎగిరె. "అయ్. నేనే ఆట గెలిసింది" అంటా ఎగిరి దుమికి నా ఈగకి కట్టిండే దారాని ఇప్పి గాలిలా ఇడిస్తిని.

"ఎవురి ఈగ శానా దూరము గాలిలా ఎగిరితే వాళ్లు గెలినట్లా?" అంటా అడిగే తిరగా రాద.

# కట్టే... కాలు ఆట

"పెద్ద కట్లు వుండాయి చిన్న ఎదురు (వెదురు) కట్టె వుంటే ఎత్తుకుని రారా" అంటా నన్ని పిలిసె జుంజగాడు.

నేను మా వామితాకి పోయి చిటికిన ఏలంత దప్పము మూరిడు పొడవుండే చిన్న కడ్డిని ఎత్తుకుని ఈదిలాకి వస్తిని.

అబిటికే నంజగాడు, జుంజగాడు రెండు మూర్లంత పొడవు వుండే కట్టెల్ని చేతుల పట్టుకుని నిలిసిండారు. నాకి ఒగ కట్టె ఇచ్చిరి.

నేను పోయి నేలమింద రెండు మూర్లంత జాగాల గుండ్రము గీసి ఆ గుండ్రముల చిన్న కడ్డిని (కట్టె) ఏస్తిని.

అబుడు నంజగాడు మొదలు ఆట నేనే ఆడతానని గుండ్రములా పోయి నిలునికుని తన చేతిలాని పెద్ద కట్టెల గుండ్రముల పెట్టిండే చిన్న కట్టెని ఎత్తి జోరగా తల ఎనక పక్కకి ఇసరే. ఆ కట్టే అంత దూరముల పడె నేను పోయి ఆ కట్టె పడిండే జాగాల గుర్తుగా ఒగ రాయి పెట్టి చిన్ని కట్టెని తెచ్చి తిరగా గుండ్రముల ఏస్తిని.

ఏసింది తడువు జుంజగాడు గుండ్రముల నిలుసుకుని పెద్ద కట్టెల చిన్ని కట్టెని ఇసరె. ఆ కట్టె నంజగాడు ఇసరిన కట్టెకన్న ఈ పక్క పడె.

నంజగాడు పోయి ఆ కట్టె పడిన జాగాల రాయిని గుర్తుగా పెట్టె. చిన్ని కట్టెని గుండ్రముల ఏసే. అబుడు నేను ఇసరితిని. అది అందరి కన్నా ముంద్ర పడె.

మేము ఇసరిన కట్టెల అందరికన్నా తక్కువ దూరముల పడిండే జుంజగాడు, ఇసరిండే కట్టె దానింక వాడు నేను ఇసరిన కట్టె పడిండే జాగాగి పోయి ఆ చిన్ని కట్టెని చేతిలా ఎత్తుకుని కుంట కుంటా ఒగకాలులా వచ్చి గుండ్రముల కట్టె ఏసి నిలుసుకునే.

వాడు కట్టె గుండ్రముల ఎస్తానే నా పెద్ద కట్టెల ముంద్ర పక్క జోరగా జిమ్మితిని (విసిరితిని). అట్ల జిమ్మింది తడువు వాళ్లిద్రు కట్టె పడిన జాగా తాకి పారత వుండారు. నేను అట్లె వాళ్ల ఎనకాల పారితిని. అంత దూరముల కట్టె నేల మీద పడతానే నంజగాడు పెద్ద కట్టెల దాన్ని జిమ్మి కట్టెని కాలుపైన పెట్టుకునె (కుడి కాలు వేళ్ల పై బాగముల). నేను బిర్నా పారి నా పెద్ద కట్టెల చిన్న కట్టెని జిమ్మి నా కుడికాలు మీద కట్టెని పెట్టుకుంట్ని.







# ఉద్దిలు చెండాట

ఉద్దిలు (గుంపు) చెండాటకని అయిదుగురు, అయిదుగురు రెండు జట్లుగా అయితిమి.

బొమ్మ బొరుసులా ఆట మా జట్టు వాళ్లకి వచ్చె. మా జట్టు వాళ్లంతా చేరి ఒగరి పక్కల ఒగరు గుండ్రముగా నిలుసుకుంటానే రాంగాని జట్టులాని అయిదుగురు పోయి మా కన్న ఇరవై అజ్జల దూరముల నిలుసుకునిరి.

అబుడు నేను నా జేబులాని చెండుని తీసి మా జట్టులాని సీనగానికి ఇస్తిని. వాడు రవిగానికి ఇచ్చె. ఇట్ల వాళ్లు నలుగురు చెండుని చేతల మారస్తా 'నువ్వే పెట్టుకో' అంటా నా చేతికి ఇచ్చిరి.

నేను చెండుని కుడి చేతి పిడికిల్ల పట్టుకుని చేతిని చొక్కా లోపల కడుపుతావ మూసిపెట్టుకుంట్ని. వాళ్ల నలుగురు కూడా చేతిలా చెండు వుండే మాద్రిగా చేతుల్ని కడుపు తావ చొక్కా లోపల మూసిపెట్టుకునిరి. ఆమీట ఆట ఆడేకి సురువు సేస్తిమి. మేము చొక్కాలాని చేతుల్ని తీసి మారతా వాళ్లని కొట్టేకి పోయే మాద్రిగా చేస్తావుంటే వాళ్లు చెండు ఏట్లు యాడ పడతామే అని రవంత రవంత ఎనక్కి పోతావుండారు. మా జట్టులాని వాళ్లంతా చెండు వాళ్లతావే వున్నట్ల వాళ్లని కొట్టెకి వాళ్ల మింద మిందకే పోతావుండారు. ఇట్ల రవంత దూరము పోయినంక రాంగాడు నా తావ చెండు లేదనుకుని వచ్చి నన్ని ముట్టీశా. వాడట్ల ముడతానే నేను నా చేతిలాని చెండుని తీసుకుని వాని బాగా దంచిస్తిని.

"నీ తావ చెండు వుందా?" అంటా రాంగాడు ఏట్లు తిని ఆ పక్క పారీశా.

ఆమీట మా జట్టు వాళ్లంతా తిరగా ఒగతావ ఒగరి పక్కల ఒగరు గుంపుగా నిలుసుకుని చెండుని పిడికిల మార్సుకుని ఆట ఆడేకి సురువు చేస్తిమి.

నేను అందరికన్నా ముంద్రపారి ఆ జట్టు వాళ్లని చేతిల కొట్టెకి మారతా పోతావుండా వాళ్లు నన్ని నా జట్టు వాళ్లని చూసి ఎనక్కి ఎనక్కి పారతా వుండారు. ఇట్ల మేము









# కడ్లేతే ఆట

"కడ్లేతే ఆట ఆడాల నాకి పిడికిడు కడ్లు కత్తిరించి యీతాతా" అంటా మా తాతతాకి పారితిని.

మకర్లు, మరములు అల్లేకని ఎదురు మాను (వెదురు) బొంబులని కత్తరించి చీల్చతా వుండిన తాత ఒక జానిడు పొడవు పిడికిలు దప్పము వుండే పచ్చి ఎదురు బొంబుని ఎత్తుకుని దాన్ని అర్దానికి చీల్చి పక్కలపెట్టి ఇంగర్దముల ఇరవై చిన్న చిన్న కడ్లగా చీల్చి "ఇందాప్పా... ఆడుపో" అంటా నా చేతికిచ్చె.

నేను నా రెండు పిడికిలా ఆ కడ్లని పట్టుకుని ఒగే వుసురులా యీదిలాకి పారితిని.

"ఏమిటికినా కడ్లెత్తుతుకుని అట్ల పారతావు?" అని అడిగే రామి.

"కడ్లేతే ఆటకి మీ" అంట్ని.

"అట్లంటే?"

"ఇది కడ్లల ఆడే ఆట, ఈ ఆటల కడ్లపైన కడ్లు ఉంటాయి. కింద కడ్లు కదలకుండా పైన వుండే కడ్లని ఎత్తాలా, దీన్నే కడ్లేతే ఆట అనేది" అని నేను రామికి సెప్పతా వున్నెట్లే "మారగాడు కొత్త కడ్లు తెచ్చిండాజు కడ్లేతే ఆట ఆడదాము రాండా" అని కిర్లె అశోకుడు.

వాడు అనింది తడువు చిన్నోళ్లంతా నా చుట్టుతా ముసురుకునిశిరి.

ఆమీట మేమంతా సేరి ఆ కడ్లల వుండే చిన్న చిన్న పోగుల్ని పిసరుల్ని పీకి, వంకర కడ్లుని పక్కెసి, నీటముగా (నిటారుగా) నాజూకుగా వుండే పిడికడు కడ్లని ఆటకని ఎత్తుకుంటిమి.

ఆమీట అంద్రు సేరి చప్పాళ్లు ఏస్తిమి. మొదలు ఆట నాకి వచ్చె. నేను కూడిచేతి పిడికిల్ల కడ్లెత్తుకుని నేలపైన కూకొంటానే అంద్రునా సుట్టూ ఒగరి పక్కల ఒగరు గుంద్రముగా కూకొనిరి.

అబుడు నేను పిడికిల్ని పైనకి కిందకి వూపి కడ్లని నేలపైన ఏస్తిని. కడ్లంతా చల్లా చదరగా పడిండాయి. దాంట్ల మూడు కడ్లు ఒగొగటిగా ఇంగ మూడు కడ్లు ఒగటిపైన ఒగటిగా మిగిలిండే కడ్లంతా గుంపుగా పడిండాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Atadukundam+Ra**

* * *